మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :146 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 23-10-2024 పేజీలు :4 వెల : 2రూ

# ధరణి స్థానంలో భూమాత..




నమస్తే హైదరాబాద్ : గత ప్రభుత్వం తీసువచ్చిన ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్?ఐసీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ధరణి బాధ్యతలు నిర్వహిస్తున్న టెరాసిస్ ప్రైవేటు సంస్థను కాదని, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్ కి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఎన్ఐసీతో కీలక ఒప్పందం చేసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మూడేళ్ల పాటు ధరణి నిర్వహణ బాధ్యతలు నిర్వహించనుంది ఎన్ఐసీ. ఎన్?ఐసీ పనితీరు బాగుంటే మరో రెండేళ్లు నిర్వహణ బాధ్యతలను పొడిగించనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ తెలిపింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత

మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు ప్రక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే ప్రక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలిపోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# నేడు కేరళకు వెళ్లనున్న సీఎం రేవంత్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : ళైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (%జవీ =వఝత్ష్ట =వఽఽఎ%) మంగళవారం సాయంత్రం కేరళ (%ఖవతీఝశ్రీఝ%)కు వెళ్లనున్నారు. బుధవారం కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ (%ూతీఱఝఅఝ +ుఅన్ష్రఱ%) నామినేషన్ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. వయనాడ్ (%ఔఝఝఱఽ%) నుంచి ఎంపీగా ప్రియాంక గాంధీ నామినేషన్ (%చీశీఎఱఅఝ-ఱశీఅ%) వేయనున్నారు. వయనాడ్ ఉప ఎన్నిక గెలుపు కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. గాంధీ కుటుంబానికి చెందిన ప్రియాంక తొలిసారిగా ఎన్నికల బరిలో నిలవడంతో అధిష్ఠానం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ప్రియాంక గాంధీ గెలుపు కోసం యావత్ కాంగ్రెస్ దృష్టి కేంద్రీకరించింది. గత లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్‌తోపాటు రాయ్ బరేలీ స్థానం నుంచి పోటీ చేసి, రెండుచోట్లా విజయం సాధించారు. రాయ్ బరేలీ నుంచి ఎంపీగా కొనసాగుతూ వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గాంధీ కుటుంబాన్ని రాయ్ బరేలి, అమేథీ తర్వాత అక్కున చేర్చుకున్న నియోజకవర్గం వయనాడ్. 2019లో కాంగ్రెస్ కంచుకోట అమేథీలో రాహుల్ గాంధీ ఓటమి పాలవగా, వయనాడ్ మాత్రం అఖండ విజయాన్ని అందించింది. 2024 లోకసభ ఎన్నికల్లోనూ అక్కడి ప్రజలు రాహుల్ గాంధీని అక్కున చేర్చుకున్నారు. అత్యధిక మెజారిటీతో గెలిపించారు. అందుకే.. గాంధీ కుటుంబానికే చెందిన ప్రియాంకను బరిలో నిలపడం ద్వారా వయనాడ్ తమకెంతో ప్రత్యేకమని చెప్పేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. వయనాడ్‌లో యూడీఎఫ్ తరఫున కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రియాంక గాంధీ ఈ నెల 23న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ విషయాన్ని ఏఐసీసీ సోమవారం అధికారికంగా ప్రకటించింది. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని ఏఐసీసీ తెలిపింది. కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నేతలతోపాటు ముఖ్యమంత్రులు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారని స్పష్టం చేసింది.

## మీకూ, మీ కాంగ్రెస్ పార్టీకో దండం..



నమస్తే హైదరాబాద్ : జగిత్యాల జిల్లా జాబితాపూర్‌లో కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడు గంగారెడ్డిని దారుణంగా హత్య చేశారు. కారుతో వెనుక నుంచి ఢీ కొట్టి, సంతోష్ అనే వ్యక్తి కత్తితో దాడి చేశారు. రక్తం మడుగులో ఉన్న గంగారెడ్డి ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయాడు. పాతకక్షలతోనే హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పలుమార్లు సంతోష్‌పై పోలీసులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు కుటుంబసభ్యులు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గంగారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. మరోవైపు గంగారెడ్డి హత్యకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి హత్యకు పాల్పడిన నిందితుల్ని పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపై నిరసన చేపట్టడంతో పట్టణంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసుల తీరుపై జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రాజ్యంలో కాంగ్రెస్ నేతలకే రక్షణ కరువైందని ఆరోపించారు.

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

ఈ ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మీకూ, కాంగ్రెస్‌కో దండం అంటూ విప్ అడ్లూరి లక్ష్మణ్‌తో ఘాటుగా వ్యాఖ్యానించారు.. అవమానించారు, మానసికంగా వేధించారు.. అయినా భరించామన్నారు. కనీసం మమ్మల్ని బతకనివ్వరా అంటూ జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. స్వచ్ఛంద సంస్థ పెట్టుకొని ప్రజలకు సేవ చేస్తా.. ఇక ఉండలేనంటూ ఆవేదన వ్యక్తంచేశారు. భౌతికంగా నిర్మూలిస్తుంటే పార్టీలో ఎందుకుండాలంటూ జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# వాయనాడ్ ఉప ఎన్నికకు ప్రియాంక గాంధీ నామినేషన్..



నమస్తే హైదరాబాద్ : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికకు బుధవారం(అక్టోబర్ 23) నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ చీఫ్‌లు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తోపాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. బుధవారం ఉదయం 11 గంటలకు కల్పేట కొత్త బస్టాండ్ నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ భారీ రోడ్‌షో నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ ఎదుట నామినేషన్ దాఖలు చేయనున్నారు. గత వారం వాయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉపఎన్నికను ఎన్నికల సంఘం ప్రకటించడంతో, క్రియాశీల రాజకీయాల్లో చేరిన ఐదేళ్ల తర్వాత ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతున్నారు ప్రియాంక. ఆమె పార్లమెంట్‌లోకి ప్రవేశించే అవకాశం ఉన్న కేరళ నియోజకవర్గం నుండి ప్రియాంక గాంధీ ఎన్నికల అరంగేట్రం కోసం వేదిక సిద్ధమైంది. వాయనాడ్ ఉప ఎన్నికను ఈసీ ప్రకటించిన వెంటనే, కేరళలోని తన అభ్యర్థిగా ప్రియాంక గాంధీ అని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిని కాంగ్రెస్ వాయనాడ్ నుంచి పోటీకి దింపడంతో, ఆ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు వాయనదింటే ప్రియాంకరి (వయనాడ్‌కు ఇష్టమైనది) అని రాసి ఉన్న పోస్టర్‌లు దర్శనమిచ్చాయి.

2లో

# మరోసారి ఉక్రెయిన్ యుద్ధ ప్రస్తావన తీసుకొచ్చిన మోదీ..




నమస్తే హైదరాబాద్ : రష్యాలోని కజాన్‌లో జరుగుతున్న బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రష్యాలోని పర్యటిస్తున్నారు. కజాన్ నగరంలో చేరుకున్న ప్రధాని మోదీకి అఖండ స్వాగతం లభించింది. అక్టోబర్ 23, 24 తేదీల్లో రెండు రోజుల పాటు కజాన్‌లో బ్రిక్స్ సదస్సు నిర్వహిస్తున్నారు. సమ్మిట్ సందర్భంగా ప్రధాని మోదీ, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. మంగళవారం(అక్టోబం 22) ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. బ్రిక్స్

2లో

# మా బాధ తీర్చండి



నమస్తే హైదరాబాద్ : గ్రామాల నుంచి పట్టణాలకు అరకొర బస్సులు నడపడటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రమాదకరమని తెలిసినా కూడా ఫుట్‌బోర్డు ప్రయాణం చేసి స్కూళ్లు, కాలేజీలకు వెళ్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో చదువు కోసం తమ ప్రాణాలనే ఫణంగా పెడుతున్నారు. ముఖ్యంగా షాద్‌నగర్ %-% ఆమనగల్లులో బస్సుల కొరత కారణంగా పలువురు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలోనే తమకు భరోసా కల్పించాలంటూ టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు లేఖ రాశారు. గతంలో షాద్‌నగర్ %-% ఆమనగల్లు రూట్‌లో 10 బస్సులు నడిపిస్తే ఇప్పుడు.. కేవలం నాలుగు బస్సులే నడిపిస్తున్నారని సజ్జనార్‌కు రాసిన లేఖలో విద్యార్థులు పేర్కొన్నారు. ఆ నాలుగు బస్సులు కూడా సమయానికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన బస్సుల్లో విద్యార్థులు సరిపోవడం లేదని తెలిపారు. అందుకే బస్సుల సంఖ్యను పెంచి విద్యాసంస్థల సమయానికి అనుగుణంగా నడిపించాలని కోరారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని బస్సులు నడపాలని.. లేదంటే అందరం కలిసి ధర్నా చేస్తామని తెలిపారు. తమ గ్రామం నుంచి డిగ్రీ కాలేజీలు దూరంగా ఉండటంతో ఆర్టీసీ బస్ పాస్ పరిమితి 35 కిలోమీటర్లు సరిపోవడం లేదని ఓ విద్యార్థి తెలిపాడు. ఆర్టీసీ బస్ పాస్ పరిమితిని 45 కిలోమీటర్లకు పెంచాలని విజ్ఞప్తి చేశాడు. విద్యార్థులు ఇలా ప్రమాదకరంగా ఫుట్‌బోర్డుపై వెళ్లడానికి సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. బస్సుల సంఖ్య తక్కువగా ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఇలా ఫుట్‌బోర్డుపై ప్రమాదకరంగా ప్రయాణించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని.. బస్సుల సంఖ్యను పెంచాలని టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను కోరారు.

# వాయనాడ్ ఉప ఎన్నికకు ప్రియాంక గాంధీ నామినేషన్..

2024 లోక్‌సభ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి గెలిచిన తర్వాత అమేథీని నిలబెట్టుకోవాలని రాహుల్ గాంధీ నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో వాయనాడ్ సీటుకు రాహుల్ రాజీనామా చేయడతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇదిలావుండగా, వాయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీపై భారతీయ జనతా పార్టీ నవ్య హరిదాస్‌ను రంగంలోకి దించింది. హరిదాస్ పార్టీ డైనమిక్ లీడర్లలో ఒకరిగా పేరు తెచ్చుకున్నారు. వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీర్. నవ్య 2007లో తన బి.టెక్ పూర్తి చేసింది. ప్రస్తుతం ఆమె కోజికోడ్ కార్పొరేషన్‌లో కౌన్సిలర్‌గా ఉన్నారు. అంతేకాదు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేస్తున్నారు.భారత ఎన్నికల సంఘం అక్టోబర్ 15న మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా 48 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్ స్థానాలకు ఉప ఎన్నికలను ప్రకటించింది. కేరళలోని 47 అసెంబ్లీ నియోజకవర్గాలు, వయనాడ్ పార్లమెంట్ స్థానానికి మొదటి దశ పోలింగ్ నవంబర్ 13న జరుగుతుంది. రెండో దశ ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ అసెంబ్లీ నియోజకవర్గం, మహారాష్ట్రలోని నాందేడ్ పార్లమెంట్ స్థానానికి నవంబర్ 20న జరుగుతుంది. ఫలితాలను నవంబర్ 23న ప్రకటిస్తారు.

# మరోసారి ఉక్రెయిన్ యుద్ధ ప్రస్తావన తీసుకొచ్చిన మోదీ..

సదస్సులో పాల్గొనేందుకు రష్యాలోని కజాన్ చేరుకున్న ప్రధాని మోదీ శాంతి సందేశం ఇచ్చారు. పుతిన్‌తో సంభాషణలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, బ్రిక్స్‌కు అధ్యక్ష పదవిని విజయవంతం చేసినందుకు రష్యాను అభినందించారు మోదీ. అంతేకాదు చాలా దేశాలు ఈ గ్రూప్‌లో చేరాలనుకుంటున్నాయని తెలిపారు.బ్రిక్స్ సదస్సు కోసం కజాన్ లాంటి అందమైన నగరానికి వచ్చే అవకాశం రావడం సంతోషకరమైన విషయమని ప్రధాని మోదీ అన్నారు. ఈ నగరంతో భారతదేశానికి లోతైన, చారిత్రక సంబంధాలున్నాయని గుర్తు చేశారు. కజాన్‌లో భారత కొత్త కాన్సులేట్‌ను ప్రారంభించడంతో ఈ సంబంధాలు మరింత బలపడతాయన్నారు. జూలైలో జరిగిన వార్షిక శిఖరాగ్ర సమావేశం ప్రతి రంగంలో సహకారాన్ని బలోపేతం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. మూడు నెలల్లో రెండవ రష్యా పర్యటన భారత్ %-% రష్యా మధ్య సన్నిహిత సమన్వయం, బలమైన స్నేహాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో తన సంభాషణ సందర్భంగా, రష్యా %-% ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న సంఘర్షణ అంశాన్ని ప్రస్తావించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని విశ్వసిస్తున్నామన్నారు. శాంతి, స్థిరత్వానికి ముందస్తుగా తిరిగి రావడానికి మేము పూర్తిగా మద్దతు ఇస్తున్నామని, అన్ని ప్రయత్నాలలో మానవత్వానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మోదీ వెల్లడించారు. రాబోయే కాలంలో అన్ని విధాలా సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.ప్రధాని మోదీతో జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ, జూలైలో మోదీతో జరిగిన భేటీ చాలా మంచి చర్చలు జరిగినట్లు గుర్తు చేసుకున్నారు. రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడుతున్నాయన్నారు. ఇద్దరం చాలాసార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నాం. కజాన్‌ను సందర్శించడానికి ఆహ్వానాన్ని అంగీకరించినందుకు మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పుతిన్. బ్రిక్స్ సదస్సు ప్రారంభోత్సవంలో పాల్గొని, చాలా ముఖ్యమైన చర్చలు జరుపుతామని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. భారతదేశం %-% రష్యాల మధ్య సహకారానికి చాలా ప్రాముఖ్యతనిస్తామని పుతిన్ తెలిపారు. భారతదేశం %-% రష్యా మధ్య సంబంధాలు చారిత్రాత్మకమైనవని పుతిన్ పేర్కొన్నారు. ఇదిలాఉండగా, ప్రధాని మోదీ, అధ్యక్షుడు పుతిన్‌ల భేటీ సందర్భంగా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ.. మా సంబంధాలు చాలా బలంగా ఉన్నాయని, మా మాటలను అర్థం చేసుకోవడానికి మీకు అనువాదం కూడా అవసరం లేదని అన్నారు. దీనిపై ప్రధాని మోదీ బహిరంగంగా నవ్వుతూ కనిపించారు.

## రాష్ట్ర నూతన ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎస్ కే హుస్సేన్ ప్రమాణ స్వీకారం

శుభాకాంక్షలు తెలిపిన మండల ఉపాధ్యక్షుడు ఇనుముల నాగరాజు




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ) తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన మొట్టమొదటిసారిగా సార్వత్రిక ఎన్నికల్లో జరగగా సుమారు 2000 మంది ఫోటోగ్రాఫర్ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకుని రాష్ట్ర అధ్యక్షునిగా రెండోసారి ఎస్.కె హుస్సేన్ నీ అత్యధిక ఓట్లు వేసి గెలిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఎమ్మెల్సీ కోదండరాం,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వారి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్.కె హుస్సేన్ కు దేవరుప్పుల మండల ఫోటో వీడియో గ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు బానోతు వీర నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అమృత ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు ఇనుముల నాగరాజు శాలువా కప్పి శుభాకాంక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో, సలహాదారులు నల్ల సతీష్, గుగులోతు నరేందర్, తదితరులు, పాల్గొన్నారు,

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



కాజిపేట్ అక్టోబర్ 22 (నమస్తే హైదరాబాద్ ) పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక మడికొండ లోని రాజరాజేశ్వరి కళ్యాణ వేదిక లో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు.కాజీపేట్, మడికొండ, ధర్మసాగర్, ఎల్కతుర్తి, వేలేరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహం ఈ రక్తదాన పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్తీ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుమల్ , ఇన్స్ స్పెక్టర్లు కిషన్, పులిరమేష్,తో యం. జి. యం రక్తనిది ఇంచార్జ్ ఆశతో పాటు ఎస్. ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# షెడ్యూలు కులాల అభ్యున్నతికి నిరంతర కృషి.




జనగాం( నమస్తే హైదరాబాద్) : షెడ్యూల్ కులాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా
మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులతో, కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.
డిసిపి రాజమహేంద్ర నాయక్ తో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, అంబేద్కర్ భవనం, ఎస్సీ ఎస్టీ వసతి గృహాలు, స్టడీ సర్కిల్ భవనం ల ఏర్పాటు మొదలగు అంశాల మీద సమగ్రంగా సమీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.మా పరిధిలో ఆర్థిక సహాయం అందించే కేసులు పెండింగ్ లో లేవన్నారు.
కోర్టు పరిధిలో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నామన్నారు.
వసతి గృహాల విద్యార్థులందరూ ఒకే చోట విద్యను అభ్యసించే విధంగా. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ పరిధిలో 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.
అంబేద్కర్ భవనం, స్టడీ సర్కిల్ భవనం నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందగానే తగిన భూమి ని కేటాయిస్తామన్నారు.
ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించడానికి కొత్త
బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలని పంపిస్తామన్నారు.
డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ... తమ పరిధిలో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్,ఏసిపి లు, విజిలెన్స్ మనటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రాజమౌళి, రాగల్ల ఉపేందర్, జి కృష్ణ సత్యనారాయణ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ధాన్యం కొనుగోళ్లు సకాలంలో పూర్తి చేయాలి
- డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 22 : రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. మండల పరిధిలోని బండ రామారం, మంచ తండా, రామన్నగూడెం, వెంపటి, గొట్టిపర్తి, తుంగతుర్తి, తూర్పు గూడెం గ్రామాలలో ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశాల మేరకు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ... రైతులకు ఇబ్బందు లు లేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా రైతులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఏ ఒక్క రైతుకు ఇబ్బంది జరగకుండా ఐకెపి కేంద్ర నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ వర్తించని రైతులకు రుణమాఫీ జరిగే విధంగా చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి దయానందం, ఎంపీడీవో శేషు కుమార్,ఏపీఎం కొమ్ము రాంబాబు, సీసీ గడ్డం యాదగిరి, ఇన్చార్జి సీసీలు నర్సింగ్ నాయక్, నర్మద, ఏఈఓ లు జోష్నా, మహితా రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ రేగటి పూలమ్మ, మాజీ ఎంపిటిసి మద్ది నాగలక్ష్మి కృష్ణమూర్తి, ఆంబోతు రవీందర్, సుమన్, గుగులోతు రవి, సజ్జన్,ఆయాగ్రామాల మహిళా సంఘం సభ్యులు, వివో ఏ లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెడ్ల పార్టీగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీలో బహుజనులకు స్థానం లేదు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 22 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అంటే రెడ్ల పార్టీగా మారిందని ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీసీలకు అది యాదవ సామాజిక వర్గానికి ప్రాధాన్యత లేకుండా పోయిందని బీసీ సంఘం నాయకులు మోడం స్వామి అన్నారు .మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పనిచేస్తూ గుమ్మడవెల్లి గ్రామ ఉపసర్పంచ్ గా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్గా రెండు పర్యాయాలు, ఎలాంటి మచ్చ లేకుండా పనిచేసిన చెవిటి వెంకన్న యాదవ్ కు ప్రాధాన్యత లేని రైతు సమన్వయ కమిటీ సభ్యుడు గా పదవి ఇవ్వటం ఏమిటని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీసీ సామాజిక వర్గం నుండి అలాగే యాదవ సామాజిక వర్గంలో మంచిపట్టున్న చెవిటి వెంకన్న యాదవ్ కు అన్యాయం చేయడం ఏమిటి అని అన్నారు. ఎన్నికల ముందు ఇతర పార్టీల నుండి ఎన్నో రకాలుగా ప్రలోభాలు పెట్టిన కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ అందరి నాయకులతో మంచిగా ఉండి పార్టీ విజయానికి కృషి చేసిన చెవిటి వెంకన్న యాదవ్ ప్రాధాన్యత లేని పదవి ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డిలు పునరాలోచించాలని వారు కోరారు. బీసీల అణచివేత విధానంలో ఇది ఒక భాగం బీసీ నాయకుడుగా ఎదుగుతున్న చెవిటి వెంకన్న యాదవ్ కు మంచి పదవి ఇస్తే 2029 అసెంబ్లీ ఎన్నికల నాటికి బలమైన నాయకుడుగా ఎదిగి తమకేమైనా అడ్డు వస్తాడని ఆలోచనతో ప్రాధాన్యత లేని పదవి ఇచ్చారని ప్రశ్నించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ బీసీ నాయకుల ఎదుగుదలకు జిల్లా నాయకులకు ఇష్టం లేనట్లు కనిపిస్తోందని అందుకు ఉదాహరణ వెంకన్న యాదవ్ కి ఇచ్చిన ప్రాధాన్యత లేని పదవి అని వారన్నారు.బీసీల కు న్యాయం జరగాలంటే అంచలంచలుగా ఎదిగి తుంగతుర్తి నియోజకవర్గంలో బలమైన కేడర్ ను కలిగిన చెవిటి వెంకన్న యాదవ్ కు ప్రాధాన్యత ఉన్న పదవి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ నాయకులు రాము, మహేష్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీయూడబ్ల్యూజే..

## శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టు నాయకులు

## టీఎస్ యూడబ్లూజేయు నుండి టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు శేరిలింగంపల్లి జర్నలిస్టులు



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్): తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో నిర్వహించారు. చందానగర్ లోని పీజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి



శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యుజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యుజెదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాలు విసిరారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే, అందుకు అనుగుణంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతి పత్రం సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళు తున్నామని అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు సీనియర్ జర్నలిస్టులు..

ఈ సందర్భంగా పలువురు శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు టిఎస్ యుడబ్ల్యూజే నుండి టియుడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీఎస్ యు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, రాజేష్ లతో పాటు జర్నలిస్టులు సుధాకర్, సతిష్ కుమార్, కృష్ణ సాగర్,రాజు సాగర్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రామస్వామి,సత్యం, ఆనంద్ గౌడ్, శర్ఫుద్దీన్,శశిధర్ శాస్త్రి, సురేష్, మహేష్, శివ కుమార్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్, కృష్ణ, శైలజ, మల్లేష్ ,మూర్తి, దేవేందర్, కృష్ణమా చారి,బండి రామకృష్ణ గౌడ్, శేఖర్ యాదవ్, శ్యామ్, రవి ముదిరాజ్, గిరిబాబు, వరవేంశ్వరుడు, ఎన్ శ్రీనివాసు,అనిల్,శ్రీకాంత్ యాదవ్,కే బాబు, అశోక్,శేఖర్ యాదవ్,భాస్కర్,పులి అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):ఆల్విన్ కాలనీ 124డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రయ నగర్ కాలనీలో పదిహేడు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, జగదీష్, నాగభూషణం, మల్లేష్, సంతోష్ బిరాదర్, భూమి, నాగేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# చెవిటి వెంకన్న కు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 22) సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కు రాష్ట్ర షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని జాతియ యాదవ హక్కుల పోరాట సమితి నాగారం మండల అధ్యక్షులు బట్టు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆయన గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో అంకిత భావంతో పని చేసి పార్టీ కి ఎనలేని సేవలను అందించినారు అని కొనియాడారు. పార్టీలో సుదీర్ఘంగా కొనసాగుతున్న ఆయనకి కార్పొరేషన్ పదవిని ఇవ్వకపోవడం అనేది యాదవులందరికీ తీవ్ర అన్యాయం చేసినట్లే అని అన్నారు.

# మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో మార్గం...!

## ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా చర్యలు చేపట్టండి..

## మంత్రి శ్రీధర్ బాబును కోరిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ...



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్): మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో నిర్మాణంలో భాగంగా నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో కలిసి మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టలేరని మంత్రిని కోరామని తెలిపారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం, ప్రజా సౌకర్యార్థం నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గతంలో శాసన సభ సమావేశాలలో నేను మాట్లాడిన సంగతి విదితమే నని అన్నారు.వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాలు అదే స్థాయిలో ఉండాలనే లక్ష్యంతో ప్రజారవాణాను విస్తృత పరచాలనే ఉద్దేశ్యంతో, నగరం ఎంత పెరిగినా.. ఎన్ని పరిశ్రమలు వచ్చినా.. లక్షలాది మంది ప్రజలు వచ్చినా తట్టుకునేలా.. విశ్వనగరంగా ఎదగడానికి, అన్నిహంగులతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు మెట్రోను నగరం నలువైపులా విస్తరించాలని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ లు లింక్ రోడ్లు వంటి అభివృద్ధి చేయడం అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సారని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి ,మాకు గౌరవంగా ఉందని చెప్పడానికి చాల సంతోషిస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.అదేవిధంగా బ్రహ్మాండంగా ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు, కొత్త రోడ్లు వేయడం జరిగినది అని పీఏసీ చైర్మన్ గాంధీ మంత్రి దుద్దిళ్ల బాబుకు తెలిపారు.ఈ విషయంపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.

# హో సరస్వతి విద్యా మందిర్ కు సాహితీహో ఆర్ధిక సహాయం.



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) హోబీజేపీ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మియాపూర్ నివాసితులు కలివేముల మనోహర్ కుమార్తెహో సాహితీ తన జన్మదిన సందర్భంగా వరుసగా 9వ సంవత్సరం దుండిగల్ లో నిహో శిశు మందిర్హో పాఠశాలకు అభివృద్ధికి తన యొక్క ఒక నెల వేతనంను రూ.50000.00 ( ఏబదిహో వేల రూ.) సరస్వతీ విద్యాపీఠం దుండిగల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమన్నారాయణ కి సాహితీ కలివేముల చెక్కు రూపంలో ఆర్థిక సాయంహో అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ప్రధాన కార్యదర్శి మహేష్ ,యాదగిరి కలివేముల, మహాలక్ష్మీ ,,మంజుల,మనోహర్ కలివేముల పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ బిల్లుల కోసం రూ.20 వేలు లంచం

## ఏసీబీకి చిక్కిన పెబ్బేరు మున్సిపల్కమిషనర్ ఆఫీసులో కొనసాగుతున్న సోదాలు



నమస్తే హైదరాబాద్ : లంచం తీసుకుంటూ వనపర్తి జిల్లా పెబ్బేర్ మున్సిపల్ కమిషనర్ఆదిశేషు ఏసీబీ అధి కారులకు పట్టుబడ్డారు. కాంట్రాక్టర్ నుంచి రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా మున్సిపల్ కమిషనర్ను రెడ్ హ్యాండెడ్గా మహబూబ్నగర్ ఏసీబీ అడిషనల్ఎస్పీ కృ ష్ణగౌడ్పట్టుకున్నారు. మున్సిపల్ ఆఫీస్ లో ఏసీబీ ఆఫీసర్ల సోదాలు కొనసాగుతున్నాయి.

# వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొప్పుల లక్ష్మి శేషారెడ్డి.



నమస్తే హైదరాబాద్ : అందోల్ నియోజకవర్గం లోని వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొప్పుల లక్ష్మి శేషారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచనల మేరకు ఈ కమిటీని ప్రభుత్వం ఖరారు చేసింది. వైస్ చైర్మన్ గా మన్నె ఈశ్వరయ్య తో పాటు 16 మంది డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది. సందర్భంగా చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను మార్కెట్ కమిటీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. చైర్మన్ ఎన్నికకు కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కమిటీకి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మద్యం ధ్వంసం చేసిన ఎక్సైజ్ మరియు సివిల్ పోలీసులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 22: తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో గతంలో జరిగిన అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల సమయంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారి వద్ద నుండి మరియు సారాయి అమ్ముతున్న వారి వద్ద పట్టుబడిన బీరు, విస్కీ మరియు సారాయి సీసాలను పట్టుకొని అమ్మిన వారిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. వారి వద్ద పట్టుకున్న మద్యం సీసాలను నల్గొండ జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు తుంగతుర్తి ఎక్సైజ్ సిఐ రజిత మరియు ఎస్సై నిర్మల ఆధ్వర్యంలో మంగళవారం తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీను నాయక్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ క్రాంతి కుమార్ సమక్షంలో 16 కేసులకు సంబంధించిన సుమారు ఎనిమిది వందల లీటర్ల బీరు 150 లీటర్ల విస్కీ 10 లీటర్ల సారాయిని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ మరియు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది పాల్గొన్నారు.

# మూసీ పునరుజ్జీవన సన్నాహక సమావేశం

హాజరైన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామల్..



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షతన మంగళవారం మూసీ పునరుజ్జీవనసన్నాహక సమావేశం శాలిగౌరారం, మోత్కూర్, అడ్డగూడూర్ , నాగారం, తిరుమలగిరి మండలాల ముఖ్యనాయకులు ,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా నిధుల తో కలిసి మేడిపల్లిలోని ఎస్వీఎం హెూటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన దిశగా ప్రభుత్వం మంచి నిర్ణయం తో ముందుకు వెళుతుందనీ.కాళేశ్వరం తో బిఆర్ ఎస్ అవినీతి చేసిందనీ మండిపడ్డారు

బీజేపీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎము మాట్లాడుతున్నారో వాళ్ళకి అర్థం కావడం లేదన్నారు ముఖ్యమంత్రి చేసిన నిర్ణయాన్ని మనం స్వాగతించాలి మూసీ ప్రక్షాళన చేస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాకు మేలు జరుగుతుందనీతుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు మేలుజరుగుతుందితుంగతుర్తి నియోజకవర్గానికి 300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తున్నామని అన్నారు

మోత్కూర్ లో విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్ ను తీసుకువచ్చాను తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు అవసరమైన చెక్ డ్యాం లను నిర్మాణం చేసే బాధ్యత నాదేనని అన్నారు.మురుగు నీరు ను శృద్ధి చేసి మంచి నీటిని అందిస్తామని ప్రతి మండలంలో మూసీ ప్రక్షాళన పై ప్రజలకు కాంగ్రెస్ నేతలు తెలియపర్చాలనీ తెలిపారుఅంతర్జాతీయంగా మూసీ ని అభివృద్ధి చేసుకుందామని

బీడు బారిన నేల లకు నీరును తీసుకువస్తాను తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాలుగా అభివృద్ధి ని అందిస్తాను వ్యవసాయ ,వైద్య,విద్యా రంగాన్ని అభివృద్ధి చేసుకుందామనికాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం నాకు ఎమ్మెల్యే గా అవకాశం ఇచ్చి ప్రజలకు సేవ చేయడానికి అవకాశం ఇచ్చిందిరానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలి ముఖ్యమంత్రి గారు బలంగా ఉన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారు రేవంత్ రెడ్డి గారిని చూసి ప్రతి పక్షాలు భయపడుతున్నాయి మందుల సామేల్ అన్నారు మూసి పరిరక్షణ మనఅందరి బాధ్యత అనిఅన్నారు.

# రావుల నరసమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి



(నమస్తే హైదరాబాద్ ):జనగామ జిల్లా బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు రావుల తిరుపతిరెడ్డి నానమ్మ రావుల నరసమ్మ దశదినకర్మకు మంగళవారం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, జిల్లా యువజన నాయకుడు కోతి ప్రవీణ్, కాడబోయిన యాదగిరి,వడ్లకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం చేసిన దేవునూర్ యువకులు





ధర్మసాగర్ అక్టోబర్ 22 (నమస్తే హైదరాబాద్ ) పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మసాగర్ పోలీసుల ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి కళ్యాణ వేదిక లో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. ధర్మసాగర్ మండలం దేవునూర్ యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహం ఈ రక్తదాన పాల్గోని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి పోలీస్ ల చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్తీ డ్రింక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుమల్ , ఇన్స్ స్పెక్టర్లు యం. జి. యం రక్తనిది ఇంచార్జ్ ఆశతో పాటు ఎస్. ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి దశ చాలా కీలకమైనది..........



**ప్రతి విద్యార్థి చదువు పైన దృష్టి సారించాలి............**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే.....**

**పాఠశాలల పర్యవేక్షణలో ఎంఈఓ చందా రమేష్ కు కలెక్టర్ అభినందన.**

నమస్తే హైదరాబాద్ : విద్యార్థి దశ కీలకమైందని, ప్రతి ఒక్కరూ విద్య పై దృష్టి సారించాలని అందుకు ప్రతి ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండాగే అన్నారు.

మంగళవారం రోజున రాజపేట మండలం పాముకుంట గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , కాషాగూడెం లోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ పాఠశాలలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు.పాఠశాల లోని మౌళిక వసతుల ఏర్పాట్లు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాల పరిధిలో నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతను ఏర్పాటు చేయాలన్నారు. పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చి మొక్కలను తీసి వేయాలన్నారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోని ఆరవ, నాలువ తరగతి చదు వుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసాన సామర్థ్యాలను పరీక్షించారు. హిందీ పాఠ్య పుస్తకం లో ని పేరా ని పిల్లలతో చదివించారు. పాఠశాలలో చదువుకునే పిల్లల అందరికి స్కూల్ యూనిఫామ్ అందిచడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల సంఖ్య వివరాలను ఎంఈఓ చందా రమేష్ ద్వారా అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాలల నిర్వహణ పట్ల, ఎంఈఓ చందా రమేష్ పర్యవేక్షణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం కాషాగూడెం లోని అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి పిల్లల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి,బియ్యం, పాల పాకెట్స్, కోడిగుడ్ల నిల్వ లను , పరిశీలించారు. అంగన్ వాడి కేంద్రానికి ప్రతి పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్వాడీ టీచర్ చూడాలన్నారు.పూర్వ ప్రాథమిక విద్య వర్క్ బుక్ ను పరిశీలించి, చిన్నారుతో ముచ్చటించారు.బాల్య దశ లోనే చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా విద్య ను అందించాలన్నారు.పౌష్టిక ఆహారం లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు.కేంద్రంలోని పిల్లలకు ఆట, పాటలు నేర్పించాలన్నారు. మంచి విద్యా బుద్ధులు నేర్పించాలని అంగన్వాడీ టీచర్ కు సూచనలు చేశారు. అంగన్ వాడి కేంద్రం లోని బాలింతలకు , గర్భిణీలకు , పౌష్టిక ఆహారం అందిస్తున్నారా కలెక్టర్ అని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని నాగవేణి , మండల విద్యాధికారి చందా రమేష్, అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరు మార్కెట్ కమిటీని తక్షణమే ప్రకటించాలి



నమస్తే హైదరాబాద్ : 7/10/2023 న విడుదలైన జీవో నెంబర్ 43 ప్రకారం మూటకొండూర్ మండలం మరియు ఆత్మకూరు మండలంలను కలిపి మార్కెట్ కమిటీ ని ఏర్పాటు చేయవలసి ఉండగా పక్షపాత ధోరణితో ప్రభుత్వ విప్ అయినటువంటి బీర్ల ఐలయ్య ఇట్టి జీవోను తుంగలో తొక్కి మోటకొండూరు మండలం లోని ట్రేడర్స్ ని మరియు రైతులను ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమించడం శోచనీయం తక్షణమే మోటకొండూరు మండలం నుండి నామినేట్ చేయబడిన డైరెక్టర్ల నియామకము ను రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల జనరల్ సెక్రెటరీ ఎగ్గిడీ కృష్ణ మరియు మండల్ మాజీ కోఆప్షన్ ఎండి బురాన్, మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ, బిఆర్ఎస్ మండల నాయకులు దడిగ మధు, బొబ్బలి బుచ్చిరెడ్డి, బొట్ల కృష్ణ కాదురి ఎరేందర్ , బొట్ల ప్రశాంత్ బీరకాయల రాము తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..